క్లుప్తంగా

నిరాశ్రయులకు అన్నదానం


అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కడప అర్బన్: కడప నగరంలోని శంకరాపురానికి చెందిన కడిమెల్ల విశ్వనాథరాజు, శైలజ దంపతులు తమ పిల్లల పుట్టిన రోజు సందర్భంగా రిమ్స్ హాస్పిటల్‌లో నిరాశ్రయులకు ఆదివారం అన్నదానం చేశారు. ఆర్టీసీ కార్గోలో పనిచేస్తున్న బెల్లంమండివీధికి చెందిన కొప్పోలు వెంకట సురేంద్ర తర పుట్టిన రోజు సందర్భంగా ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహంలో వృద్ధులకు అన్నదాన నిర్వహించారు. హిమవర్షిణి ఫౌండేషన్ సభ్యులు గుండ్లకొండ విజయలక్ష్మి, గుండ్లకొండ రవి, పుట్టా పురుషోత్తం, వెంకటసురేష్ బాబు, రెడ్డిలక్ష్మణ్, దామోదర్, ఎలక్ట్రీషియన్ మధు, గుండ్లకొండ రాఘవేంద్ర, గుండ్లకొండ శ్రీ చరణ్, రవి, కరిమున్నీసా పాల్గొన్నారు.

విలువలతో కూడిన పాఠ్యాంశాలు ఉండాలి

కడప ఎడ్యుకేషన్: సిలబస్‌లో విలువలతో కూడిన పాఠ్యాంశాలను పొందుపరచాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి ఓ ప్రకటనలో కోరారు. పాఠశాలల్లో విలువల విద్యా పుస్తకాన్ని ప్రభుత్వం అందజేస్తున్న సందర్భంగా ఆయన సూచనలు చేశారు. నైతిక విలువలు, నీతి కథలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలతో కూడిన పాఠాలుండేవని చెప్పారు. ప్రస్తుతం ఆధునీకరించిన సిలబస్‌లో విద్యార్థులకు ఎక్కువ భాగం సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పాఠ్యాంశాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. ఒత్తిడితో కూడిన ప్రపంచంలో విద్యార్థులు తమ భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకునే పరిస్థితి లేదన్నారు. వ్యక్తిత్వ వికాసం కోసం ప్రత్యేక తరగతులు కేటాయించాలని కోరారు.

ఘనంగా శ్రీశ్రీ వర్ధంతి


నివాళులర్పిస్తున్న కొండాసుబ్బయ్య

కడప ఎడ్యుకేషన్: శ్రీశ్రీ నేటితరానికి ఆదర్శప్రాయుడని పాలకొండయ్య ట్రస్టు అధ్యక్షుడు కొండ సుబ్బయ్య అన్నారు. శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో కడప నగరంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరంగం శ్రీనివాసరావు సామాన్య జీవితాన్ని ప్రారంభించి తన తెలుగు సాహిత్య గేయ రచయితలతో అభిమానుల చే శ్రీశ్రీగా బిరుదు అందుకున్న మహాకవి అన్నారు. సినీ రంగంలో ఎన్నో ఉత్తమ గీతాలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రాయల్ కరీముల్లా, నాగయ్య పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

కడప రూరల్: కడప నగరం నాగరాజుపేటలోని శ్రీనివాస ఆసుపత్రిలో సోమవారం ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ అంపాపత్తిని గౌరీ తెలిపారు. ఈ శిబిరంలో ఊపిరితిత్తుల పటుత్వ పరీక్షలతోపాటు ఎక్స్ రే సేవలను ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఊపిరితిత్తుల సంబంధిత బాధితులు ఈ ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

21న యోగా ప్రదర్శన


యోగాసనాలు ప్రదర్శిస్తున్న జనం

కడప కల్చరల్: కడప ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో యోగా మాస్టర్ డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి ఆదివారం యోగా తరగతులు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్‌రెడ్డి పర్యవేక్షణలో యోగాసనాలపై అవగాహన కల్పించారు. వారం రోజులపాటు యోగాసనాలు, సూర్య నమస్కారాలపై ప్రత్యేకంగా సాధన చేయిస్తున్నట్లు యోగా మాస్టర్ తెలిపారు.

చిన్నారుల సందడి

కడప కల్చరల్: ఆదివారం ఆట విడుపు కార్యక్రమంలో భాగంగా కడప శిల్పారామంలోని సాంస్కృతిక వేదికపై చిన్నారులు తమ ఆటపాటలతో సందడి చేశారు. కడప నగరానికి చెందిన మెను డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు పలు జానపద, శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించారు. శిల్పారామం ఎస్.కృష్ణప్రసాద్ పర్యవేక్షించారు.

నేడు బి.మఠంకు కలెక్టర్ రాక

బ్రహ్మంగారిమఠం: మండలంలో అభివృద్ధి పనుల కోసం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, కలెక్టర్ శ్రీధర్ హాజరవుతున్నట్లు టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు సి.సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఎద్దులాయపల్లెదగ్గర నోదయ పాఠశాల భవనాలకు కేటాయించిన దాదాపు 20 ఎకరాలు భూమిని పరిశీలిస్తారు. అనంతరం తోట్లపల్లె దగ్గర నిర్మించిన మహాగురుకుల బాలుర పాఠశాల పరిశీలన, బ్రహ్మంగారిమఠంలో ప్రహరీ నిర్మాణ పరిశీలన అనంతరం స్వామి దర్శనం ఉంటుందని తెలిపారు.

వైఎస్ఆర్‌సీపీలో నియామకాలు

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా అనుబంధ విభాగ కమిటీలను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. వివరాలిలా ఉన్నాయి.

జిల్లా రైతు విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా పి.ఓబుల్‌రెడ్డి (మైదుకూరు), ఆర్ఎల్‌వీ ప్రసాద్‌రెడ్డి (పులివెందుల), ప్రధాన కార్యదర్శులుగా పి.మహేశ్వర్‌రెడ్డి (ప్రొద్దుటూరు), ఇ.నాగసుబ్బారెడ్డి (బద్వేలు), డి.పద్మనాభరెడ్డి (మైదుకూరు), ఎం.సుధీర్‌కుమార్ (జమ్మలమడుగు), వై.శివారెడ్డి (కమలాపురం), కార్యదర్శులుగా చిన్న నారాయణరెడ్డి (కమలాపురం), డి.భాస్కర్‌రెడ్డి (ప్రొద్దుటూరు), కె.రమణారెడ్డి (బద్వేలు), ఎం.మహేశ్వర్‌రెడ్డి (మైదుకూరు), ఎస్.పద్మనాభరెడ్డి, యు.రఘురామిరెడ్డి(జమ్మలమడుగు), మస్తాన్‌రెడ్డి (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చంద్ర ఓబుల్‌రెడ్డి (కమలాపురం), ఎం.పాలకొండారెడ్డి, కె.చంద్రయ్య (ప్రొద్దుటూరు), డి.రాజశేఖర్‌రెడ్డి, వి.కృష్ణారెడ్డి (బద్వేలు), పి.లక్ష్మిరెడ్డి (మైదుకూరు), ఎల్ఎస్ కృష్ణారెడ్డి, జి.ద్వారకనాథరెడ్డి (పులివెందుల), పి.శ్రీకాంత్‌రెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి (జమ్మలమడుగు)లు నియమితులయ్యారు.

జిల్లా ఎస్సీ విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా యు.సంజీవరాయుడు (కడప), వై.నందకుమార్ (మైదుకూరు), ప్రధాన కార్యదర్శులుగా పి.శ్రీనివాసులు(కమలాపురం), పి.చిట్టిబాబు (జమ్మలమడుగు), టి.చిన్న సంజన్న (ప్రొద్దుటూరు), ఏసోబు (పులివెందుల), బి.నాగరాజు(కడప), కార్యదర్శులుగా ఎస్.రామయ్య (కడప), బి.చిన్ని (కమలాపురం), ఎం.గంగయ్య (బద్వేలు), జె.శంతురాజు (మైదుకూరు), ఎం.సుధాకర్ (ప్రొద్దుటూరు), సి.ప్రసాద్ (జమ్మలమడుగు), పి.వెంకటయ్య (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జె.రమణ, ఎం.ఓబులేశు, దేవరాజు (కడప), తిరుపాల్, ఎం.జయరాములు (బద్వేలు), జె.నగేష్, టి.రాజశేఖర్ (కమలాపురం), జె.ఆనందరావు (మైదుకూరు), ఎస్.నవీన్, డి.సంతోష్‌కుమార్ (ప్రొద్దుటూరు), కె.భరత్ (జమ్మలమడుగు), యు.రమేష్, డి.వెంకటేశ్వర్లు (పులివెందుల)లు నియమితులయ్యారు.

జిల్లా సోషల్ మీడియా విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎస్‌కే ముదస్సర్, బి.చిన్న ఓబయ్య (కడప), ప్రధాన కార్యదర్శులుగా ఎస్.రుద్ర (బద్వేలు), డి.సురేంద్రారెడ్డి (ప్రొద్దుటూరు), జి.జీవన్ (కడప), ఎస్.కిశోర్‌రెడ్డి (మైదుకూరు) కృష్ణగోపాల్ రెడ్డి (కడప), కార్యదర్శులుగా ఎం.పవన్‌కుమార్ (పులివెందుల), ఎస్.విజయచంద్ర మౌళి (బద్వేలు), ఎస్‌కే అక్రమ్ (జమ్మలమడుగు), ఎల్.రాజు (ప్రొద్దుటూరు), హెచ్.హసన్‌బాషా, ఓ.సిద్దయ్య (జమ్మలమడుగు), కె.సుదర్శన్ (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.సిద్దయ్య , బిలాల్ ముల్లా (పులివెందుల), ఎస్.ఉపేంద్రారెడ్డి, కె.బద్రినాథ్, బి.గురుమహేంద్ర (బద్వేలు), డి.గురుప్రసాద్, డి.మేతనల్లి, ఎం.రాముడు (జమ్మలమడుగు), ఎం.సురేష్, ఎం.అనిల్‌కుమార్‌రాజు (ప్రొద్దుటూరు), సొహైల్, ఎం.భాస్కర్, ఎం.వెంకటేశ్ (కడప), వెంకట్‌కుమార్, రవికుమార్ (మైదుకూరు) నియమితులయ్యారు.

జిల్లా ఎస్టీ విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా దాసరి వెంకటేశ్ (కమలాపురం), కె.వెంకట శ్రావణ్‌కుమార్ (కడప), ప్రధాన కార్యదర్శులుగా ఇ.సుధాకర్ (ప్రొద్దుటూరు), చందు (మైదుకూరు), సి.చంద్రశేఖర్ (కడప), ఎం.కృష్ణానాయక్ (జమ్మలమడుగు), బి.తిరుపాల్‌నాయక్ (బద్వేలు), కార్యదర్శులుగా బి.మల్లికార్జున (కమలాపురం), ఎం.మురళీనాయక్ (ప్రొద్దుటూరు), శ్రీనివాసులు (మైదుకూరు), వి.రాజేష్ (కడప), ఎం.లక్ష్మయ్య (బద్వేలు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎం.కృష్ణానాయక్ (జమ్మలమడుగు), కేవీఎస్ చలపతి (పులివెందుల), జగన్నాథం సురేష్, వి.శ్రీనివాసులు (కమలాపురం), వై.సుధాకర్, అంజినాయక్ (ప్రొద్దుటూరు), ఎస్.శ్రీను (మైదుకూరు), ఎం.కేశవనాయక్, ఆర్.శివశంకర్, సతీష్ నాయక్ (జమ్మలమడుగు), వి.రవితేజ, ఎం.సుమిత్రనాయక్, వెంకట సుబ్బయ్య (కడప), ఎం.రామ్మోహన్, జగన్నాథం అంజయ్య (బద్వేలు), ఎం.సుధాకర్‌నాయక్, బి.శ్రీను నాయక్ (పులివెందుల) నియమితులయ్యారు.

జిల్లా వాణిజ్య విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎస్.మహమ్మద్ రఫీ (ప్రొద్దుటూరు), హిదాయతుల్లా (కడప), ప్రధాన కార్యదర్శులుగా బి.సుధాకర్ (కమలాపురం), జి.వెంకట సుబ్బయ్య (బద్వేలు),పి.శ్రీనాథ్‌రెడ్డి, పి.గిరిధర్‌రెడ్డి (జమ్మలమడుగు), ఇ.వీరారెడ్డి (పులివెందుల), కార్యదర్శులుగా కె.సుబ్బారెడ్డి, ఎ.చిన్ననాగిరెడ్డి (మైదుకూరు), ఆర్ఎస్ రమేష్ (పులివెందుల), ఈశ్వరయ్య (కమలాపురం), షేక్ హనీఫ్ (ప్రొద్దుటూరు) డి.ఓబయ్య (బద్వేలు), హఫీజుల్లాఖాన్ (కడప), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లక్ష్మిరెడ్డి, గణేష్ (కమలాపురం), డి.శేఖర్‌రెడ్డి, షేక్ జమాల్‌వలీ (ప్రొద్దుటూరు), కె.రాంప్రసాద్, ఇస్మాయిల్, గోరు (కడప), బి.సుమన్‌కుమార్ (జమ్మలమడుగు), ముల్లా జిలానీ, జి.సంపత (పులివెందుల) నియమితులయ్యారు.

జిల్లా వలంటీర్ల విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా షేక్ ఆసీఫ్ (ప్రొద్దుటూరు), రిజ్వాన్ (కడప), ప్రధాన కార్యదర్శులుగా మధుసూదన్‌రెడ్డి (పులివెందుల), ఫయాజ్ అహ్మద్ (కడప), బి.రెడ్డెన్న (కమలాపురం), షేక్ షామీర్‌బాషా (జమ్మలమడుగు), కార్యదర్శులుగా ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి (బద్వేలు), శ్రీనివాసులురెడ్డి (పులివెందుల), యు.రాజేష్ (కడప), ప్రసాద్‌రెడ్డి (కమలాపురం), ఎస్.ప్రసాద్‌రెడ్డి (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్.రమేష్‌రెడ్డి, ఎ.శివారెడ్డి (బద్వేలు), ఇ.పవన్‌కుమార్, ఎస్.విష్ణువర్దన్ (పొద్దుటూరు), ఆర్.విద్యాసాగర్‌రెడ్డి, ఎస్.షామీర్‌బాష (పులివెందుల), షేక్ అబ్దుల్ ఖాదర్, హబీబుల్లా, దేవ్‌కుమార్ (కడప), శ్రీను, సుధాకర్‌రెడ్డి (కమలాపురం), పి.మదన్ మోహన్ (జమ్మలమడుగు)నియమితులయ్యారు.

జిల్లా చేనేత విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా కె.నాగమల్లేష్ (కమలాపురం), ప్రధాన కార్యదర్శులుగా డి.ఈశ్వరయ్య (పులివెందుల), ఎ.నాగరాజు (కడప), సి.శ్రీనివాసులు (జమ్మలమడుగు), చెన్నరాయుడు (బద్వేలు), పి.జితేంద్ర (మైదుకూరు), కార్యదర్శులుగా కె.రామసుబ్బయ్య (ప్రొద్దుటూరు), ఎస్.శ్రీనివాసులు (కడప) కె.నారాయణస్వామి (పులివెందుల), వై.గోపాలకృష్ణ (జమ్మలమడుగు), యు.రవిచంద్ర (కమలాపురం), జి.నారాయణ (మైదుకూరు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి.శ్రీను, పి.రామచంద్ర, ఎం.నాగభూషణం (ప్రొద్దుటూరు), కె.శ్రీనివాసులు, డి.శ్రీరాములు (పులివెందుల), పి.సుబ్బరాయుడు (జమ్మలమడుగు), ఎం.రామాంజనేయులు, కె.శివప్రసాద్ (కమలాపురం), జె.వెంకట రమణ, ఎ.రంగయ్య (బద్వేలు), బి.శ్రీను (మైదుకూరు)లు నియమితులయ్యారు.

జిల్లా యువజన విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎం.సందీప్ (ప్రొద్దుటూరు), పి.రహమతుల్లా ఖాన్(పులివెందుల), ప్రధాన కార్యదర్శులుగా ఎం.వీరప్రసాద్‌రెడ్డి (మైదుకూరు) ఎం.సొహైల్‌ఖాన్ (కడప), నాగసుబ్బారెడ్డి (కమలాపురం), కె.ప్రసాద్ (బద్వేలు), వి.రాఘవేంద్రారెడ్డి (జమ్మలమడుగు), కార్యదర్శులుగా సాయి శేఖర్‌రెడ్డి (కమలాపురం), టి.వెంకటరెడ్డి (మైదుకూరు), సి.వెంకట్ (ప్రొద్దుటూరు), షేక్ మౌలాలి (కడప), ఎల్.రామాంజనేయులురెడ్డి (పులివెందుల), షేక్ జాఫర్ (బద్వేలు), జి.శివకుమార్‌రెడ్డి (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్‌మెంబర్లుగా చల్లా సునీల్‌కుమార్, ఎస్.లక్ష్మిరెడ్డి (పులివెందుల), ఎ.మురళీకృష్ణ, డి.చంద్రకాంత్, ఎస్.పీరుల్లా, ఎన్.శివశంకర్, ఎస్.శ్రీనివాసులు (కడప),ఎస్.మహమ్మద్ అర్షద్, బి.జగదీష్ రెడ్డి (బద్వేలు), ఎస్.మహమ్మద్ సలీం, ఎస్.మహేశ్వర్‌రెడ్డి (కమలాపురం), ఫణి,యల్లారెడ్డి (మైదుకూరు), టి.బాలాజీ నివాస్, పి.సుమన్‌కుమార్‌రెడ్డి (ప్రొద్దుటూరు), ఎన్.కిరన్‌కుమార్‌రెడ్డి, జి.గోవర్ధన్‌రెడ్డి, మహమ్మద్ హనీఫ్(జమ్మలమడుగు) నియమితులయ్యారు.

వైఎస్సార్ టీయూసీ కమిటీ

జిల్లా ఉపాధ్యక్షులుగా కేఎం నూరుల్లా షరీఫ్ (కడప), పి.వలీవర్ (మైదుకూరు), ప్రధాన కార్యదర్శులుగా ఎస్.ఇబ్రహీం మేహా (కడప), డి.వెంకట సుబ్బయ్య(బద్వేలు), డి.రమణారెడ్డి (జమ్మలమడుగు), పి.ఉమామహేష్ (ప్రొద్దుటూరు), జి.చిట్టిబాబు (కమలాపురం), సి.బాలాజీ (పులివెందుల), కార్యదర్శులుగా ఎస్.అనితకుమారి (కడప), బి.చలపతి (పులివెందుల), జి.రాజారత్నం (కడప), అక్బర్‌బాష (ప్రొద్దుటూరు), వై.జగన్‌మోహన్‌చారి (బద్వేలు), జి.లింగారెడ్డి (కమలాపురం), డి.వెంకటరావు (కడప), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాలాజీ, సిద్దయ్య (ప్రొద్దుటూరు), ఎస్.మహమ్మద్ ఉమర్, జి.అన్నయ్య, ఎస్‌కే నాగూర్ షరీఫ్ (బద్వేలు), టి.సోమశేఖర్‌రెడ్డి, సయ్యద్ యూసుఫ్‌బాషా, టి.శ్రీధర్ (కడప), ఎం.నాగేశ్వరరావు, వి.వెంకటేశ్, జి.మల్లికార్జున, కె.నాగభూషణం, బి.రామాంజనేయులు (పులివెందుల), పి.వెంకట సుబ్బారెడ్డి, కె.ఇమాంబాషా(మైదుకూరు) నియమితులయ్యారు.

చట్టంలో వృద్ధులకు అత్యంత భద్రత


సదస్సులో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

కడప అర్బన్: చట్టంలో వృద్ధులకు భద్రత ఉందని, వేధింపులకు గురైన వారంతా న్యాయం పొందవచ్చునని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం సందర్భంగా స్థానిక చౌడమ్మ ఓల్డేజ్ హోం, బృంద ఓల్డ్ ఏజ్ హోమ్‌లలో ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వృద్ధులను విడిచిపెట్టినా, పరిత్యాగం చేసే విధంగా వ్యవహరించినా శిక్షార్హులన్నారు. వేధింపులకు గురైన వృద్ధులు న్యాయ సేవలకోసం ఆర్డీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కడప, రాజంపేట, జమ్మలమడుగు పట్టణాల్లో ఆర్డీఓ కార్యాలయాల్లో ట్రైబ్యునళ్లు ఉన్నాయన్నారు. అప్పిలేట్ అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తారన్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100, సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ నెంబర్ 14457 అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రవీణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణ వైభోగమే!


కల్యాణ మూర్తులుగా స్వామి, అమ్మవార్లు


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

కడప కల్చరల్: శ్రవణా నక్షత్రం సందర్భంగా దేవుని కడప లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు చేసి అలంకరించారు. అనంతరం ప్రత్యేక పీఠంపై కొలువుదీర్చి కల్యాణ క్రతువు నిర్వహించారు. అర్చకులు స్వామి పక్షాన అమ్మవారి గళ సీమలో మహామంగళ సూత్రాలను అలంకరించారు. కడప నగరానికి చెందిన ఓ భక్తుడి కానుకగా ఆదివారం స్వామికి అభిషేకపు వెండి బిందె అందజేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, అర్చకులు కృష్ణమోహన్‌లు స్వామికి పూజలు నిర్వహించి కానుకలు స్వీకరించారు. చిలేకాంపల్లెకు చెందిన రామసుబ్బారెడ్డికి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

పేద విద్యార్థినులకు అండగా రెడ్డి సేవా సమితి


మాట్లాడుతున్న డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి

కడప కల్చరల్: పేద విద్యార్థినులకు అండగా రెడ్డి సేవా సమితి నిలుస్తోందని ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి అన్నారు. కడప రాజీవ్ మార్గ్‌లోని రెడ్డి సేవా సమితి ప్రాంగణంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్, వైద్య విద్య అభ్యసించే విద్యార్థులకు రూ.2 లక్షల రూపాయల ఉపకార వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరానికి 8, 9, 10వ తరగతులలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 12 మంది బాలికలకు కడప రెడ్డి హాస్టల్ నందు వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి ప్రసంగిస్తూ రాజీవ్ మార్గ్‌కు వేమన సర్కిల్‌గా నామకరణం చేసి అందులో వేమన విగ్రహం ఏర్పాటుచేశామన్నారు. పండగ దినాల్లో సంస్కృతిని ప్రతిబింబించే కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో పట్టు సాధించాలనే ఉద్దేశంతో డిజిటల్ టెక్నాలజీతో ప్రత్యేకమైన గది ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి రామచంద్రారెడ్డి, పప్పిరెడ్డి రెడ్డికుమారి, నర్రెడ్డి ఆనందకుమార్‌రెడ్డి, లింగమదిన్నె మధుసూదన్‌రెడ్డి, గుర్రంపాటి వెంకటరెడ్డి, సూత్రం శివరామసుబ్బారెడ్డి, బెల్లంరామకష్ణారెడ్డి, కరపురెడ్డి చంద్రఓబులరెడ్డి, శ్రీయపురెడ్డి శివనారాయణరెడ్డి, మోపూరి నాగేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి, ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

కడప సెవెన్‌రోడ్స్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వరనాయుడు ఓ ప్రకటనలో కోరారు. దాఖలు చేసిన తమ అర్జీలు పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డీఆర్వో కోరారు.

సభా భవన్‌లో పీజీఆర్ఎస్ నిర్వహణ

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)ను సోమవారం సభాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు మీకోసం.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ×జిల్లా కేంద్రంతోపాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని మండల, మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చునన్నారు.

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562–244437 ల్యాండ్‌లైన్ నెంబరుకు ఫోన్‌చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో సో ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసగించారు

కడప రూరల్: ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బు తీసుకొని, మోసగించిన వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కోటిపాటి సుబ్బమ్మ తెలిపారు. తన కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ 2024 డిసెంబర్, 20న ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయానికి వెళ్లినప్పుడు పరిచయమైన వ్యక్తి ఉద్యోగాలిఇప్పిస్తానని చెప్పారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ముగ్గురికి కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇప్పించడంతో నమ్మకం కలిగిందని, ఆ ఉద్యోగానికి ఒక్కొక్కరూ రూ 2.50 లక్షలు ఇచ్చారన్నారు. తర్వాత ఆయుష్మాన్ భారత్ కింద ఉద్యోగాలున్నాయంటూ మరొకరిని పరిచయం చేశారని తెలిపారు. దీంతో తనకు తెలిసిన పలువురి వద్ద నుంచి కోటి రూపాయలకు పైగా డబ్బు ఇప్పించానన్నారు. ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో మోసపోయామని గ్రహించి ఏప్రిల్ 15న డీజీపీ, ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. ఉన్నతాధికారులు కేసును ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్‌కు రెఫర్ చేసినా ఇప్పటి వరకూ న్యాయం జరగలేదని తెలిపారు.

విద్యార్థుల ఉన్నతికి దిక్సూచి.. ప్రతిభా పురస్కారం


పురస్కార గ్రహీతలతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఇతర అతిథులు

కడప కోటిరెడ్డిసర్కిల్: విద్యార్థుల ఉన్నతికి దిక్సూచిలా ప్రతిభా పురస్కారాలు ఉపయోగపడతాయని కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పాత రిమ్స్ లోని బీసీ భవన్‌లో ఆదివారం తొగటవీర క్షత్రియ కుల పదోతరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కులంలో ఉన్న వెనుకబాటుతనాన్ని, పేదరికాన్ని, అసమానతలను తొలగించే విధంగా ప్రతిభా పురస్కారాలను అందజేసి ప్రోత్సహించడం ఎంతైనా అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్న తర్వాత కులానికి, సమాజానికి ఉపయోగపడినప్పుడే జీవితానికి నిజమైన సార్థకత సిద్ధిస్తుందన్నారు. సక్సెస్ కావాలన్న తపనతోనే విద్యను అభ్యసించి దేశం గర్వించే స్థాయికి చేరుకోవాలన్నారు. తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగాసంఘం తరపున విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేన్నామన్నారు. తమ మంచి ప్రయత్నానికి సంఘం పెద్దల తోడ్పాటు మరువలేనిది అన్నారు. అనంతరం విద్యార్థులకు నగదు పురస్కారాలు, మెడల్స్, ప్రశంసా పత్రాలు, జ్ఞాపిక అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పు శంకర్, బండారు సూర్యనారాయణ, కుండా భాస్కర్, ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, టేకూరి సుదర్శన్, పల్లా మురళీ కష్ణయ్య, చౌడం సూరిబాబు, పల్లా బాలచౌడన్న, సుంకర రామచంద్రుడు, సంగినాదం ఆంజనేయులు, గోవిందు, నాగరాజు, సునీల్ జయంత్, బొమ్మిశెట్టి చంద్రశేఖర్, డాక్టర్ చౌడం వెంకటేష్, బొలిశెట్టి వెంకటస్వామి, దొండ్ల వెంకటరమణ, కాల్వ వాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో వసతులు కల్పించాలి


మాట్లాడుతున్న ట్రెజరర్ జితేంద్ర

కడప కోటిరెడ్డిసర్కిల్: కడప కేంద్రీయ విద్యాలయలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కేంద్రీయ విద్యాలయ స్కూల్ చిల్డ్రన్ పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురుభాస్కర్, జితేంద్ర కోరారు. అదనపు గదుల నిర్మాణం, మున్సిపల్ నీటి పైప్ కనెక్షన్, బోధనా పరికరాలు, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. స్థానిక వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం పేరెంట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల బయట ఆరు బస్సులకు పార్కింగ్, వీధి దీపాలు ఏర్పాటుచేయాలని కోరారు. కన్వీనర్ పి.శాంసన్ అనిల్ మాట్లాడుతూ గతంలో విద్యాలయంలో అమ్మఒడి పథంకం అమలయ్యేదని, ఏడాది తల్లికి వందనం కొనసాగించాలని కోరారు. రూట్–1 కన్వీనర్ భూమిరెడ్డి రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం కూడా ఆర్టీసీ బస్సు సౌకర్యం కొనసాగించాలని కోరారు. రూట్–6 కన్వీనర్ కె.సాయిప్రసాద్‌బాబు మాట్లాడుతూ త్వరలో పూర్తి స్థాయిలో విద్యాలయం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మౌలిక వసతులు కల్పించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో కె.జయదుర్గాప్రసాద్, మహమ్మద్‌అలీ, వస్త్రాల నరసింహులు, పి.మునీంద్ర, రమేష్, జి.రామపుల్లయ్య, ఎ.మునిరత్నరాజు, శ్రీనివాసరావు, రేఖా కిరణ్మయి, ఎస్.కల్పన, సి.సుకన్య, టి.రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

● వెండి మబ్బుల ఆకాశం



వేసవి ముగిసింది.. వరుణుడి కరుణ కోసం ఎదురుచూస్తున్న రైతులకు వెండిమబ్బులు ఊరిస్తున్నాయి. నిత్యం ఆకాశం మేఘావృతమై ఇపుడే వర్షం కురుస్తుందా అన్నట్లు దోబూచులాడుతోంది. కడప ఎస్‌టీపీసీ వద్ద ఈ చిత్రం సాక్షి కెమెరాకు చిక్కింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కడప

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



పూజలందుకున్న గంగమ్మ తల్లి

చింతకొమ్మదిన్నె : చింతకొమ్మదిన్నె మండలంలోని కొత్తపేట గంగమ్మ తల్లి దర్శనానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, నగలు, గంధం, పసుపు, వేపాకు నిమ్మకాయలు, పూలమాలలతో విశేష అలంకరణ చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి తమ మొక్కుబడులను ముడుపులను అమ్మవారికి చెల్లించుకున్నారు. మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి జంతుబలులిచ్చారు. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందు భోజన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అలాగే వీరభద్రస్వామి, శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

భూమి కోసం దళితుల నిరాహార దీక్ష

కడప వైఎస్ఆర్ సర్కిల్: తమ భూమి దక్కేంతవరకూ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తామని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటేష్, మడగలం ప్రసాద్ అన్నారు. స్థానిక డీజీహెచ్‌పీఎస్ కార్యాలయం వద్ద జరిగిన విలేకరులతో సమావేశంలో వారు మాట్లాడుతూ ఏడుగురికి ఒకటిన్నర ఎకరా చొప్పున కడప చిన్నచౌక్ పొలం సర్వేనెంబర్ 919/1, సబ్ డివిజన్ 1145, 11 46 నెంబర్లలో భూమిని కేటాయించారన్నారు. భూమికి సంబంధించిన అన్ని పత్రాలను ప్రభుత్వం జారీచేసిందని తెలిపారు. పంటలు సాగు చేసుకుంటున్న తరుణంలో వెంకటసుబ్బారెడ్డి దళితులను బెదిరించి ఈ భూములలోకి రానివ్వకుండా రౌడీలనుపంపి అడ్డుకుంటున్నారన్నారు. ప్రత్యక్ష దాడులు చేస్తామని బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. తహసీల్దారు, ఆర్డీవో, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నా దళితులను న్యాయం జరగడం లేదన్నారు. దీంతో భూమి దక్కేంత వరకూ దళితులతో కలిసి దీక్షలు చేపడతామని తెలిపారు.

వృద్ధురాలు అదృశ్యం


మేరువ సుబ్బమ్మ(ఫైల్)

కడప అర్బన్: కడప నగరంలోని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న మేరువ సుబ్బరాయుడు తల్లి మేరువ సుబ్బమ్మ(78)ఈ నెల 14న ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరానికి వెళ్లాలని బయలుదేరింది. లగేజీ బ్యాగ్‌తో రాజంపేట రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి వద్ద ఆటో ఎక్కింది. తరువాత తమ స్వగ్రామానికి వెళ్లలేదని బంధువులు తెలుపడంతో ఆమె కుమారుడు సుబ్బరాయుడు ఆదివారం అందరినీ విచారించారు. ఆచూకీ తెలియకపోవడంతో కడప చిన్నచౌక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డి తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు సీఐ నెం–9121100520 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.